# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

# విశాఖపట్నం కేంద్రం

# జాతీయ వార్తలు

తేదీ: 24-12-2024 సమయం : రాత్రి 8 గం. 30 ని. లు

## ముఖ్యాంశాలు

- ❖ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో నీతి ఆయోగ్ ఆర్థికవేత్తలతో ఈరోజు జరిగిన సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొన్నారు.
- ❖ దేశ నిర్మాణంలో అటల్ బిహారీ వాజ్పేయి వంటి నాయకులు కీలక పాత్ర పోషించారని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.
- ❖ క్రిస్టమస్ పండుగ సందర్భంగా ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.
- ❖ వినియోగదారుల హక్కులను పరిరక్షించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు.

====================

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు వచ్చే సంవత్సరం ఫిబ్రవరిలో జరగను నేపథ్యంలో నీతి ఆయోగ్ ఆర్థికవేత్తలతో న్యూఢిల్లీలో జరిగిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు పాల్గొన్నారు. ఈ సమావేశానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. కేంద్ర బడ్జెట్ 2025-26 కోసం పూర్వ సంప్రదింపులు ఈనెల 6వ తేదీన ప్రారంభమయ్యాయి. వివిధ రాష్ట్రాల ఆర్థిక మంత్రులు, రైతు సంఘాలు, ఆర్థిక వేత్తలు, ఎంఎస్ఎంఈలతో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సంప్రదింపులు జరిపారు.

====================

అటల్ బిహారీ వాజ్‌పేయీ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఈరోజు లక్నోలో 'అటల్ యువ మహా కుంభమేళా"ను రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ప్రతిభావంతులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు

అందించారు. అనంతరం రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ... దేశ నిర్మాణంలో అటల్ బిహారీ వాజ్‌పేయీ వంటి నాయకులు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.

(వాయిస్ 33 సెకన్లు)

====================

కేంద్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి కోసం ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు 2 వేల కోట్ల రూపాలయ 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేసింది. ఉత్తరప్రదేశ్ కు 1,598 కోట్లు, ఆంధ్రప్రదేశ్ కు 446 కోట్ల రూపాయల పైగా విడుదల చేసినట్లు పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ నిధులను పంచాయతీరాజ్ సంస్థలు, గ్రామీణ స్థానిక సంస్థలు వినియోగిస్తాయి. గ్రామీణ స్థానిక పాలన రూపు రేఖలను మార్చేందుకు పంచాయతీరాజ్ సంస్థలు, గ్రామీణ స్థానిక సంస్థలకు ఈ నిధులు విడుదల చేసినట్లు ఆ మంత్రిత్వ శాఖ తెలిపింది.

====================

క్రిస్టమస్ పండుగ సందర్భంగా ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్టమస్ విశ్వవ్యాప్తమైన త్యాగం, కరుణ, ప్రేమ, గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేస్తుందని ఉపరాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. ఏసు క్రీస్తు బోధనలు, ముఖ్యంగా సమకాలీన కాలంలో సర్వమత శాంతి, పరస్పర గౌరవం వంటి సూత్రాలు మన రాజ్యాంగ విలువలైన సోదరభావం, సమానత్వం, న్యాయంతో సరిపడతాయని పేర్కొన్నారు. ఈ సంతోషకరమైన సందర్భంలో ప్రతి పౌరుడు అభివృద్ధి చెందడానికి, అభివృద్ధి చెందిన సమ్మిళిత సమాజాన్ని నిర్మించడానికి పునరంకితం కావాలని ఉపరాష్ట్రపతి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

====================

దిగ్గజ చలనచిత్ర దర్శకులు శ్యామ్ బెనెగల్ అంత్యక్రియలు ఈరోజు ప్రభుత్వ లాంఛనాలతో జరిగాయి. ఆయన అంత్యక్రియలకు పలువరు చిత్ర ప్రముఖులు హాజరయ్యారు. 90 సంవత్సరాల వయస్సు గల శ్యాం బెనెగల్ వృద్ధాప్య సమస్యలతో నిన్న ముంబయిలో తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కల్యాణ్ తో సహ్ పలువురు సంతాపం తెలిపారు. భారతీయ సినిమాకు అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చిపెట్టిన గొప్ప దర్శకులు శ్యాం బెనెగల్ అని ప్రముఖులు తమ సంతాప సందేశంలో పేర్కొన్నారు. భూదాన్ పోచంపల్లి చేనేత కార్మికుల జీవితాలను, తెలంగాణా పల్లె వాతావరణాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన శ్యాం బెనెగల్ 1934 డిసెంబర్ 14వ తేదీన హైదరాబాదులో జన్మించారు. భారతీయ చలన చిత్ర రంగానికి శ్యాం బెనెగల్ అందజేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ఆయనను పద్మశ్రీ, పద్మ భూషణ్ పురస్కారాలతో సత్కరించింది. భారతీయ సినీ రంగంలో అత్యున్నత పురస్కారమైన దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు కూడా ఆయన అందుకున్నారు.

====================

జాతీయ వినియోగదారుల హక్కుల పరిరక్షణ దినోత్సవాన్ని ఈరోజు జరుపుకుంటున్నాం. 1986 డిసెంబర్ 24వ తేదీన వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టానికి రాష్ట్రపతి ఆమోదముద్ర వేయడంతో అప్పటి నుంచి ప్రభుత్వం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. అయితే ప్రస్తుత కాలానికి అనుగుణంగా 1986 నాటి వినియోగదారుల పరిరక్షణ చట్టం స్థానంలో కేంద్ర ప్రభుత్వం కొత్తగా వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం-2019ని తీసుకొచ్చింది. ఈ చట్టం వినియోగదారులకు మరింత రక్షణ కల్పిస్తుంది.

విరామం

====================

ఒక దేశం.. ఒకే ఎన్నికకు సంబంధించిన రెండు బిల్లులపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) తొలి సమావేశం వచ్చే నెల 8వ తేదీన జరగనుంది. 39 మంది సభ్యుల కమిటీలో లోక్‌సభ నుంచి 27 మంది, రాజ్యసభ నుంచి 12 మంది సభ్యులు ఉన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల చివరి వారం మొదటి రోజులోగా కమిటీ తన నివేదికను సమర్పించాల్సి ఉంది.

====================

వినియోగదారుల హక్కులను పరిరక్షించడంతో పాటు, వారికి  సాధికారత కల్పించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా, ఇ-కామర్స్ వేదికల్లో జరిగే  మోసపూరిత కార్యకలాపాల నుండి వినియోగదారులను రక్షించడానికి జాగో గ్రాహక్ జాగో యాప్, జాగృతి యాప్,  జాగృతి డ్యాష్ బోర్డ్‌ను కేంద్ర మంత్రి ఈరోజు ఢిల్లీలో ప్రారంభించారు. 'జాగో గ్రాహక్ జాగో యాప్ వినియోగదారు ఆన్‌లైన్ కార్యకలాపాల సమయంలో అన్ని URLల గురించి అవసరమైన ఇ-కామర్స్ సమాచారాన్ని అందిస్తుందని ఆయన పేర్కొంటూ....

(వాయిస్ 32  సెకన్లు)

====================

మాజీ ప్రధానమంత్రి  అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు మధ్యప్రదేశ్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ఖజురహోలో బహుళ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. దేశంలోనే మొట్టమొదటి నదుల అనుసంధానం ప్రాజెక్టు అయిన కెన్-బెత్వా నదిని అనుసంధానించే జాతీయ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు. అలాగే అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి పురస్కరించుకొని స్మారక స్టాంపు, నాణేన్ని ప్రధాన మంత్రి విడుదల చేస్తారు. 1,153 అటల్ గ్రామ్ సుశాసన్ భవనాలకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు.

====================

ప్రముఖ గాయకుడు మహమ్మద్ రఫీ శత జయంతి సందర్భంగా ప్రధానమంత్రి  నరేంద్ర మోదీ ఈరోజు ఆయనను స్మరించుకుని నివాళి అర్పించారు. మహమ్మద్ రఫీ సంగీత మేధావి అని, అతని కళా సంస్కృతి తరతరాలకు స్ఫూర్తి దాయకమని సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. విభిన్నమైన భావోద్వేగాలను, మనోభావాలను వ్యక్త పరిచే రఫీ పాటలు ఎల్లవేళలా ప్రశంసించబడుతున్నాయని అన్నారు. అతని బహుముఖ ప్రజ్ఞ విస్తృతమైనదని, మహమ్మద్ రఫీ సంగీతం ప్రజల జీవితాల్లో ఆనందాన్ని పంచుతూనే ఉండాలని ప్రధానమంత్రి ఆకాంక్షించారు.

====================

ఉత్తరాఖండ్‌లో మూడు నూతన నేర చట్టాల అమలుపై సమీక్షించేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి, హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్, ఉత్తరాఖండ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాధా రాటూరి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి పాత్రికేయులతో మాట్లాడుతూ... జులై నుంచి దేశంలో కొత్త చట్టాలు అమలవుతున్నాయని, ఈ చట్టాలను అమలు చేసేందుకు ఉత్తరాఖండ్ వేగంగా కృషి చేస్తోందని వివరిస్తూ....

(వాయిస్ 23 సెకన్లు)

====================

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) 2025 ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్‌ను ప్రకటించింది. వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 వరకు ఈ టోర్నమెంట్ జరగనుందని ఐసీసీ వెల్లడించింది.

=====================

=====================